# బాకీ

కె.వి.నరేందర్



ఏగిలివారంగ.. ఆకాశంల ఎర్రదాలు పడ్డది.

చీకటి ఇగిరిపోయేటప్పుడు ఇంటికి చేరిండు ఎరుకలి బక్కోడు. మూడు రోజులు పోలీస్‌స్టేషన్ల వుంచుకొని... అర్వ సాకిరి చేయించుకొని రాత్రి కొట్టి తెల్లారంగ ఇడిసిపెట్టిండ్రు.

పానం అగోలిచ్చినట్టయింది...

కడుపుల పేగులు డక్‌లాయించికచ్చినట్టు... ఊంచితె నెత్తురు వడ్డది.

పరిక్కంపల పండవెట్టినట్టు... పెయ్యంత సపసవ... పులి పచ్చి నొప్పులు... కాళ్లు రిల్లలు వట్టి సలాకలు గుచ్చినట్టు తిమ్మిర్లత్తన్నయ్...

''కొత్త అమీన్ సాబట. నాలుగే దెబ్బలు గొట్టిండు. లెవ్వకుంట గొట్టిండు. ఈ దెబ్బలు మందులకు తగ్గయి... పందినెత్తురు తాగాలె... పోలీస్ కచ్చీర్ల పొంటవోక పదేండ్లయింది... మల్ల గిన్నాలకు...'' అనుకుంట తలుపుకొట్టిండు.

శరీరానికంటె ఎక్కువగా మనసు మూలిగింది.

''ఊర్లె ఎక్కడ దొంగతనం జరిగినా... ఎరుకలోల్ల మీద పెడుతరు. ముందుగాల ఎరుకలోల్లను తీసుకపోయి తంతరు''

చిన్న భార్య గంగవ్వ తలుపుదీసింది. పెనిమిట్నిజూసి సోకనాలు బెట్టింది.

మంజన్‌తోని మొకం కడుక్కుంటనే భార్యని ఊకుంచిండు. పెద్ద భార్య పోశవ్వ గురించి అడిగిండు. ఏడ్పు ఆపుకుంట మస్కుల్నే పందుల్ని తోలుకపోయిందని చెప్పింది. అటెనుక చాయ వెట్టిచ్చింది.

బక్కడికి అవమానంగా వుంది...

''నీయవ్వ... గీకాలంల ఎరుకలోల్లు దొంగలేందే? సబ్బండ వర్నాలు దొంగలే... కనవడ్తలేదా? రామయ్యసారు టేసన్‌కు రాకపోతే ఇంక కొట్టేటోల్లు... సారు కడుపు నల్లగుండ... నిన్న పదో కిలాసు పోరగాండ్లయి పేపర్లు తీసుకపోవుటానికచ్చిండట నన్ను జూసి ఈడు గట్లాంటోడు అని దస్కత్‌పెట్టి ఇడిపిచ్చిండు'' అన్నడు. ''రామయ్యసారు ఎవలు? మన పోరగాండ్లను బలిమీటికి బడికి పట్టుకపోయిండు గాయిననా?'' అన్నది.

''గా సారే... కొన్ని ఉడుకునీళ్లు పెట్టు'' అనుకుంట వేటకొడవలి లెక్కుండే అతారె దీసిండు.

చిన్న గుడిసెలెక్కున్న పందుల దొడ్డిలోంచి ఓ ల్యాత పిల్లను బయటికి తీసిండు. అది కీ...కీ... అని ఒరిగింది. చింతచెట్టు కిందికి పోయి ఎడమ కాలుతోని దాని కాళ్ళను అదిమిపట్టి మెడ మీద అతారెతోని ఒక్క దెబ్బ కొట్టిండు రక్తం చిమ్మిచ్చి కొట్టింది...

ఉడుకుడుకు రక్తాన్ని తాగిండు... అర్ధగంటల నొప్పులు మాయమైనయ్... బాయిమీద తానం జేసిచ్చిండు. గంగవ్వ దొడ్డుప్పుని మంగులంల ఏంచి బట్టపేగుల వోసి కమిలిపోయి నకాడల్లా కాపింది.

***

రాజేశ్వరరెడ్డి కల్లంల నాలుగు పల్లాల వడ్లుమాయమైతె... ఆ దొంగతనం చేసింది ఎరుకలోడేనని... సర్పంచి చెప్పిండా?

ఎందుకు చెప్పిండో సమజైంది.

సర్పంచి గంగమల్లు తనకు నలభైవేలు బాకీ ఇయ్యాలె...

మొన్న ఇయ్యమని కొంచెం గట్టిగా అడిగినందుకు...గిట్ల జేసిండా... బక్కడి మనసు బగబగమండిపోయింది. ఇంట్ల మంచంల కూసుండి భార్యతోని చెప్పుకుంట బాధపడ్డడు.

''ఇయ్యాల్లగాదు, నిన్నగాదు, బాకి దీసుకొని మూడేండ్లాయె... గిట్లజేత్తడనుకోలే...'' అన్నడు.

గంగవ్వ తిట్టింది.

''మన సొమ్ము తిన్నోల్లు... నాశినమైపోతరు. సర్పంచని ఊకోవడ్తిమి. ఇంట్ల పందుల్ని సొర్రగడితె ఇంటికి తెచ్చిత్తుండే'' అన్నది.

''సర్పంచి ఎలచ్చన్లల్ల నిలవడ్డప్పుడు దీస్కునె... ఎవలకు చెప్పకురా. నలుపై వేలియ్యి. గెల్సినంక రెన్నేల్లల్ల నీ బాకి దీరుస్త... మస్కట్ మిత్తి లెక్కదీస్కున్నా పర్వాలేదు. కాని... ఊర్లె ఎవలకు చెప్పకు. నీ దండం పెడ్తరా అని అనామత్‌గ రోక రాసిచ్చిపాయె గవానా... సుబూతా? సర్పంచైనంక కండ్లగానుడే లేకపాయే. అడిగినప్పుడల్లా పట్టిచ్చుకునుడే లేకపాయె. ఏంది పటేలా... గిదేనా మర్యాద అని అడిగినందుకు దొంగతనం బెట్టిండా'' అన్నడు బక్కడు.

అప్పుడే పందుల్ని అదిలిచ్చుకుంట బక్కడి పెద్దపెండ్లామచ్చింది. పందుల్ని దొడ్లె తోలింది. మంచంకాడ కూసుండి గుడ్లల్ల నీల్లుదీస్కున్నది పోశవ్వ.

''పని చేసుక పోండ్రి'' అన్నడు బక్కడు.

పోశవ్వ బాయికాడికి పోయి బవుగాండ్లు తోమింది. పందిపిల్లను కోసి ఉప్పుకారం కలిపి ఆవటీల పెట్టింది. అటెనుక ఊదు మైసాచ్చి నిపుకల్ల కలిపి తావపెంకల తీసుకచ్చి పొగేసింది. మూలకున్న కల్లు కుండ దెచ్చి మంచం చుట్టూ బిందివోంది.

''రేపు నేనే సర్పంచింటికి పోయి అడుగుత... ఎట్ల బాకీగట్టడో సూత్త'' అన్నది కోపంగా.

''ఛత్... నువ్వేందే పోయేది. నాకు దెల్వదా? బండకింద చెయ్యి ఇరికింది. మెల్లగ దీసుకోవాలె''అన్నడు.

మర్నాడు-

సర్పంచ్ ఇంటికి పోయేసరికి అక్కడేదో పంచాది నడుత్తంది. ఎరుకల బక్కన్ని చూసి ఓ వార్డు మెంబరు.

''ఏందిరా బక్కోడా... సర్పంచికి బాకిచ్చినవా. ఊకె నడుత్తున్నవ్'' అన్నడు నవ్వుకుంట.

ఆ మాటకు సర్పంచి మొకం కందగడ్డలెక్కయింది.

''చోట్... గాని దగ్గర నేను బాకి దీస్కునుండేందే? ఎట్ల కనవడ్తన్న? అని బిడ్డదేదో పంచాదున్నదట. లింగాపురం పోవాలె. అక్కడి సర్పంచితోని మాట్లాడిరావాలె. గందుకే నడ్తుండు. నాకేమో తీర్తలేదు. బక్కులా నేను సుంకరోనితోని చెప్పంపుత పోరా...'' అన్నడు.

కలిసినప్పుడే లంబడి సుట్టిర్కం లెక్క ప్రేమలు కురిపిత్తడు. అయినా బక్కడు కరిగిపోలే... దగ్గరిదాకా వచ్చి సర్పంచికే వినవచ్చేటట్టు చెప్పిండు.

''ఇంక నాకు ఓపిక లేదయ్యా... ఇయ్యాల్లటి దినం ఓపారి వస్త. ఇయ్యక పోతే ఎట్ల వసూల్ చేసుకోవాల్నో గట్ల వసూల్ జేస్కుంట'' అన్నడు.

సర్పంచికి జల్లుమన్నది.

పిడాత గట్లంటనుకోలే... కోపమొచ్చినా తమాయించుకున్నడు. ''నువ్వు ఫికర్ చెయ్యకురా... నేను చూస్కుంట గద'' అన్నడు. బక్కడు ఇంటికి పోతుంటె... రామయ్యసారు ఎదురుపడ్డడు. ఎటో ఆందోళనగా పోతుండు... కాళ్లు తడబడుతున్నయ్... కండ్లల్ల నీళ్లున్నయ్.

''ఎటో వోతుండ్రయ్యా... ఆగమాగమైతండ్రేంది'' అన్నడు.

''అమ్మకు కిడ్నీల నొప్పచ్చిందిరా... జయితాల్ల నారాయణ డాక్టర్ దగ్గరికి తీసుకపోతన్న. నిన్న రిటైరైతిని. ఇంక పించిన్ పైసలు చేతులపల్లేదు బిడ్డా... గా రాజిరెడ్డి నడిగితే లేవన్నడు. యాభై వేలన్నా గావాలె. రమణయ్య దగ్గరికి పోతున్న...''అని చెప్పిండు.

''అయ్యా... చిన్న కులపోన్ని అనుకోకుంటే... నా యింట్ల అరువైవేలున్నయ్... తీసుకపోండ్రి'' అన్నాడు వాడు.

* * *

రామయ్య సారుకు పైసలిచ్చి పంపినంక సర్పంచి గంగమల్లు కోపంగ బండి మీదచ్చిండు. వస్తూనే ''గిదేనారా మర్యాద... ఎక్కడ పడితే అక్కన్నే బాకీ అడుగుతావా?'' అన్నడు.

బక్కడు ఏం మాట్లాడలే...

పెద్ద భార్య పోశవ్వ నులకమంచందెచ్చి పందిట్ల వేసింది. గంగమల్లు కూసోని ''నేను సర్పంచినని మర్చిపోతున్నావ్‌రా... నీ జుట్టుకూడా నా చేతులున్నది. ఇంకోపారి నలుగుట్లె నన్ను కలువడానికస్తె మంచి గుండదని చెప్పిపోవుటానికచ్చిన...'' అన్నడు.

ఇంతలో పోశవ్వ బుగ్గెండి ప్లేట్ల నాలుగు పూరీలు పెట్టుకొని వచ్చింది. ''టిపిని చెయ్యుండ్రి బాంచెన్... రాకరాక మా ఇంటిక స్తిరి''అంది.

''నీ పెండ్లాలకు తెల్సిన మర్యాద తెల్వదిరా నీకు?? పైసలెగ్గొడుతనా?? పిచ్చకుంట్ల నలుపై వేలు... హరిజన వాడల రోడ్ పోస్తన్న. రోజ్‌గార్ నిధులు రాంగనే పారేస్తతియ్'' అన్నడు పూరీలు తినుకుంట.

''ఇప్పటికి మూడేండ్లాయె...'' బక్కడు కోపంగా అన్నడు.

''ఊర్లెకెల్లి పారిపోతున్నాండ్రా? దేడ్‌దిమాకోడా.. నీ దగ్గర అప్పుదెచ్చుకున్ననంటే నా పరువేమన్న వుంటాదిరా? యాడాదిల నీ బాకి దీరుస్త... కాని నేను పదిమందిల వుండంగ రావద్దు. అది చెప్పిపోవుటానికే వచ్చిన'' అన్నడు చేయి కడుక్కొని లేచి.

బక్కడు మాట్లడలే...

''సమజైంది గదరా... ఇంకోసారి పంచాదిల కూసున్నప్పుడు రాకు'' అని చెప్పి బండి స్టార్టు చేసిండు.

''నా బాకీ మాత్రం నెలరోజుల్లల్ల కట్టుండ్రి. లేకపోతే మంచి గుండది'' అన్నడు బక్కడు కోపంగా.

ఆ మాటకి సర్పంచి అవాక్కయిండు. బక్కన్ని సీరియస్‌గ చూసి బండి రేజ్‌చేసి స్పీడుగా వెళ్లిపోయిండు.

***

ఆరోజు... ఊరంతా గుసగుసల్తో గుప్పుమంది. కచ్చీరు కాడ గదే చర్చ. ''రామయ్యసారు ఎరుకల బక్కని దగ్గర అరువైవేలు అప్పుదెచ్చుకున్నడట. అప్పుకోసం గాడే దొరికిండా''అని అనుకున్నరు.

''పించిన్ పైసలు రాంగనే ఇస్తనన్నా ఒక్కలు నయాపైసా

ఏమీలేదు ప్రభూ! స్వల్పకాలము వియోగము కలుగుతుంది.

వియోగమా? అంటూ వత్సరాజు, వాసవదత్త భయపడ్డారు.

ఇందులో భయపడవలసిన అవసరం ఏమీలేదు ప్రభూ! వారి వారి గ్రహగతులను అనుసరించి ఈ విధంగా జరుగుతున్నది. ఏది జరిగినా అంతా మన మంచికొరకే అని అనుకోవాలి. ప్రమధగణము నిరంతరము యువరాజుల వారిని పరిరక్షిస్తూ ఉన్నారు. కాబట్టి మీరు నిశ్చింతగా ఉండండి. మేము సూచించిన ఈ ముహూర్తమునకు కుమారుల వారికి వివాహము చేయండి అని సత్యమును ప్రియముగా వివరించారు. దైవజ్ఞులు చెప్పిన మాటలను వత్సరాజు, వాసవదత్త, యౌగంధరాయణుడు రుమణ్వంతుడు, వసంతకుడు అందరూ శ్రద్ధగా విన్నారు. ప్రభువు దైవజ్ఞులను యధోచితంగా సత్కరించిన తరువాత వారు అందరినీ ఆశీర్వదించి వెళ్లిపోయారు. అప్పుడు వత్సరాజు తక్కిన వారితో సంప్రదించి వారి సలహామేరకు నరవాహనదత్త వివాహ ప్రయత్నములను ప్రారంభించాడు. భరత ఖండములోని అందరికీ ఆహ్వానములను పంపాడు. వివిధ రాయబారులతో ప్రపంచములోని అన్ని ద్వీపముల వారికీ ఆహ్వానములు అందాయి. తమ మనోగతమును వత్సరాజు కళింగసేనకు తెలిపాడు. ఆమె దివ్యకాంత. అందువలన మదనమంచుక వివాహ ముహర్తము గూర్చి సోమప్రభ వంటి తన ఆత్మీయ బంధువులకందరికీ తెలియజేసింది. చూస్తూండగానే వివాహ ఘడియలు సమీపించాయి. దివ్యవేదిక సిద్ధమయింది. కళ్యాణ మంటపము దగ్గరికి నానా దేశాధి అందరూ నేల ఈనినట్లు వచ్చారు. అసంఖ్యాకమైన కానుకలను సమర్పించారు. మదన మంచుకకు ఆమె తండ్రి ఇచ్చిన దివ్యాభరణములను స్వయముగా కళింగసేన, సోమప్రభలు దగ్గర ఉండి అలంకరించారు. సాలంకృతయైన మదనమంచుక కార్తికాగతయైన చంద్రబింబు వలె ప్రకాశించింది. ఇంతలో ఎక్కడినుండో మంగళహారతులు వినబడసాగాయి. వాటిని పాడుతున్నది ఎవరా? అని అంతా పరిశీలనగా చూచారు. కాని ఎవరూ కనబడలేదు. ఆ గీతములు గానము చేస్తున్న దివ్యకాంతలు పరమశివుని చేత పంపబడ్డ అప్సరోగణము వారు కనబడకపోవడానికి కారణము మదనమంచుక సౌందర్యము ముందు తాము ఓడిపోయి లజ్జ చేత కనబడడం లేదా- అన్నట్లున్నది.

''ఓ దేవీ! గౌరీ! నీవు స్వయముగా వచ్చి రతీదేవి తపస్సును సఫలము చేశావు అన్నట్లు దివ్య ధ్వానముల మధ్య ప్రశంసలు వినబడ్డాయి.

మదన మంచుక వికసిత పద్మానన
ఉన్మీలత్ కువలయేక్షణ
బంధూక కమనీయ ఓష్ఠి
మందార స్తబకస్తని
శిరీష కుసుమ సుకుమారాంగి
త్రైలోక్య విజయార్థుడైన మన్మథుని
పంచ శరముల సమాహారము
తల్లి సౌందర్యము తండ్రి దివ్య మానవత్వమూ
పూర్వజన్మలోని రతీత్వము అన్నీ కలిసి పదహారు కళల చంద్రముఖిగా- షోడశిగా మదనమంచుక ప్రకాశిస్తున్నది.

అక్కడికి నరవాహన దత్తుడు కూడా వచ్చాడు.

> "తపంతకా!! ఏమిటి ఈ సంభ్రమము? ఎక్కడికి వెళ్లావు? ఎందుకిలా పరుగెత్తుకుని వస్తున్నావు. నీ గురించి ఇందాకటి నుండి వెతుకుతున్నాము

చుట్టూ కూర్చున్న రాజుల తలల మీది వజ్రకాంతులు, కళ్యాణ వేదికపై పడి వేదిక మొత్తమూ దేదీప్యమానమై వెలిగింది. సూర్యుడు చంద్రుడు ఒకేసారి వేదికపై ఉదయించారేమిటి? అని చూపరులు ఆశ్చర్య చకితులైనారు. గగన మార్గమునుండి దేవతలు విద్యాధరులు పూల వానలు కురిపించారు. మదనమంచుకా నరవాహన దత్తులు కళ్యాణ వేదికపై ఉన్న హోమాగ్ని చుట్టూ ప్రదక్షిణములు చేశారు. ఆ సమయములో కళింగసేన అల్లునికి సమర్పించిన హేమరత్న రాసులను చూచి చూపరులంతా ఒక కుబేరుడు కూడా ఈమె ముందు దిగదుడుపే అనుకున్నారు. వత్సరాజు ఆ సందర్భాన్ని పురస్కరించుకుని తన ప్రజలకు పంచిన రత్నముల వలన, బంగారము వలన ఇక భూలోకములో లేమి అనే మాట లేకుండాపోయింది. నర్తకీమణులు, చారణులు, వందిమాగధులు నానా విధ, సంస్తవ, నృత్య, గీత, వాద్యములతో నూతన దంపతులను స్తుతించారు. అప్పుడు కౌశాంబీ నగరమంతా జెండాలతో అలంకరింపబడింది. సుగంధ పరిమళములతో కూడిన గాలి తాకిడికి జెండాలు కూడా అటు ఇటూ కదులుతూ నర్తిస్తున్నాయా అని అనిపించింది. ఈ విధముగా వివాహ మహోత్సవములు ఎంతోకాలము జరిగాయి.

నరవాహన దత్తుడు మదనమంచుక సమేతుడై దివ్య సుఖములను అనుభవించాడు. వత్సరాజు కుమారునిపై మరుభూతిపైన రాజ్యభారమును ఉంచాడు. వత్సరాజును యౌగంధరాయణుడు ఏ విధముగా సేవించాడో అదే విధముగా తన మేధోశక్తి చేతను, భక్తిశ్రద్ధలతోను యౌగంధరాయణుని కుమారుడైన మరుభూతి నరవాహన దత్తుణ్ణి సేవించాడు. నలుగురు ఇష్టసఖులతో నరవాహన దత్తుడు కథాలాపములు చేస్తూ గడిపాడు.

ఒకనాడు నరవాహన దత్తుడు వనవిహారం చేస్తున్నాడు. మత్త కోకిలలు ఆలాపిస్తున్నాయి. మలయ మారుతుడు లతాకన్యలను ఊయలలూగిస్తున్నాడు. గండు తుమ్మెదలు ఝుంఝుమ్మని సంగీతము పాడుతున్నాయి. ఉద్యానవనములన్నీ వసంతోత్సవములకై అలంకరింపబడ్డాయి. నరవాహన దత్తుడు తన నలుగురు మంత్రులనూ వెంటబెట్టుకొని ఉద్యానవనములో విహరిస్తున్నాడు. వారంతా రకరకములైన పాటలు పాడుతూ, కథలు చెబుతూ వినోదిస్తున్నారు. వసంతకుని కుమారుడైన తపంతకుడు ఉన్నట్లుండి కనబడలేదు.

''తపంతకుడు ఎటు వెళ్లాడని వారు నలుదిక్కులా వెతుక్కున్నారు. కాని తపంతకుడు లేడు. ప్రభు. ఇతడు మనల్ని నవ్వింపజేయడంకోసం ఏ పొదల మాటునన్నో దాగి ఉండవచ్చు. అతనిని వెతికి పట్టుకోవడం కష్టం అన్నారు గోముఖాదులు. ఇలా వీరు సంభాషించుకుంటూ ఉండగానే దూరమునుండి తపంతకుడు పరుగెత్తుకుంటూ వచ్చాడు. అతని ముఖములో ఆనందము ఆశ్చర్యము దోబూచులాడుతున్నాయి. ''ప్రభూ! ప్రభూ! అంటూ తపంతకుడు వచ్చి నరవాహన దత్తుని ముందు కూలబడ్డాడు.

''తపంతకా!! ఏమిటి ఈ సంభ్రమము? ఎక్కడికి వెళ్లావు? ఎందుకిలా పరుగెత్తుకుని వస్తున్నావు. నీ గురించి ఇందాకటి నుండి వెతుకుతున్నాము అన్నారు గోముఖుడు, మరుభూతి, హరిశిఖుడు-

''నేను- అక్కడ చూచాను'' అని పెద్దగా అరిచాడు తపంతకుడు.

''ఏమి చూచావు? ఎక్కడ చూచావు?'' అని మిత్రులంతా ఒకేసారి ప్రశ్నించారు. ''ఎవరినో చూచాను. వారు నరవాహన దత్తులవారిని తన దగ్గరికి తీసుకొని రమ్మంటున్నారు.''

''ఎవరిని చూచావు? ఎందుకు రమ్మంటున్నారు? వారు మనుషులా? రాక్షసులా? మిత్రులా, శత్రువులా ప్రభువును తన దగ్గరికి పిలిచే అధికారము వారికి ఎక్కడిది?'' అని మరుభూతి ప్రశ్నించాడు. వారు మానవులు కాదు రాక్షసులూ కాదు. ఎవరో దేవకన్య ఆకాశమునుండి దిగి వచ్చింది. తన కాంతితో అన్ని దిక్కులను ప్రకాశింపచేస్తున్నది.''

**(ఇంకా వుంది)**

---

**(9వ పేజీ తరువాయి)** పొరుగూర్లె మెదడువాపు రోగమస్తందని... వూర్లెకచ్చిన నా పందుల్ని సుంకరోల్లతోని వేటాడి చంపిచ్చిండు... పందుల్ని కుట్టిన దోమలు మనుషుల్ని కుడితె చచ్చిపోవుడేనని వూరోల్లని ఎగేసిండు... అప్పు ఎగవెట్టిండు... అంటరానోడు అప్పిచ్చినా లోకువే... ఈ లోకంల'' అన్నడు బాధగా.

''పదకొండు పందుల్ని చంపింద్రు.. మా అంటరాని జీవాలు... వూరోల్ల అశుద్దాన్ని తింటయిగావచ్చునయ్యా... కాని ఆల్ల మనసుల్లవున్న అశుద్దాన్ని ముక్కుతోనైనా వాసన చూసుటానికి ఇష్టపడయ్... అవి చెట్లు చేమలు తినయయ్యా... పచ్చదనాన్ని కాపాడుతయ్... అవ్వి అశుద్దాన్ని తిని పరిశుభ్రతను కాపాడుతయ్. అయినా మా పంది జాతి అంటరానిదైంది...''

వాడి కళ్లల్లో నన్నటి కన్నీటి తెర... ఎండ పొడకి జిగేల్ మంది.

''ఎనుకట ఈ వూరిని ఏలిన హన్మంతరావ్ దొర కూడా ఇంటి పక్కకు పందులు పోతే మమ్ముల్నీ, మా కులాన్నీ బండబూతులు తిడుతుండె... ఇయ్యాల్ల పట్నంల ఆయినె సీమపందుల్ని పెంచుకుంట అమ్ముతండు.''

వాడి మాటలకు రామయ్యసారు శిలావిగ్రహం లెక్క అయిపోయిండు. వాడిలోని సంఘర్షణ బయటకు చెప్పుకునే అవకాశం మొదటిసారి దొరికింది.

''పంది తల్లిని ఓ పోరడు కొడితే... అది గుర్రుమనుకుంట మీదబడి కరిచిందని పంచాదివెట్టి... నా దగ్గర నాలుగువేలు జుర్మానా తీసింద్రు గాని... దాని తల్లి మనసునర్థం జేసుకోలే... ఊరోల్లకు బాకీలిత్తన్నమని ఎన్నడు మిడిసిపడలేదయ్యా... మా బాకీ ఎగ్గొట్టాలనుకునేటోల్ల ఇండ్లల్లనే పందుల్ని తోలుతం...''

వాడి కన్నెప్పుల కింద ఉప్పెనలా పొంగుతున్న వేదన...

''మీకు చెప్పేటోన్ని కాదయ్యా... అదేందోగాని బాకి అనంగనే అందరికి డబ్బే యాదికస్తది... కాని డబ్బుదేముందయ్యా...

ఓ మనిషి మరో మనిషికి... ఓదార్పు బాకీపడాలె.

ఓ మనిషి ఇంకో మనిషికి... కన్నీళ్లు బాకీ పడాలె.

ఓ మనిషి మరో మనిషికి... సంతోసం బాకీ పడాలె.

ఓ మనిషి మరో మనిషికి... చల్లటి చూపు బాకీ పడాలె.

మీరు ఇంక అర్నెల్లదాక బాకీ పైసలియ్యకపోయినా... నేను అడిగెటోన్ని కాదయ్యా... చెప్పంపితే నేనే వచ్చేటోన్ని...'' అన్నడు.

బక్కడిలో మరో మనుసున్న మనిషిని చూసిన రామయ్యసారు లేచి నిల్చొని కన్నీళ్లతో నమస్కరించిండు.

అంతటి వ్యక్తి నమస్కరించేసరికి తట్టుకోలేని బక్కడు...

''అయ్యో... బాబయ్యా... మీరు నాకు దండం పెట్టుడేంది?'' అనుకుంట రామయ్య కాళ్లమీద సాష్టాంగ పడిపోయిండు.★